


మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




మంగళవారం 15 సెప్టెంబర్ | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

# ఘనంగా మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జయంతి వేడుకలు







భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట మున్సిపాలిటీలోని 33 వ వార్డు విద్యానగర్ గణేష్ చౌరస్తాలో హై మాస్ట్ లైట్లను సోమవారం రాత్రి ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పన భద్రత కల్పించడం భాగంగానే స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు కోరిక మేరకు గణేష్ చౌరస్తాలో హైమాస్ట్ లైట్స్ లను ప్రారంభించామని అన్నారు. స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జయంతి రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు మున్సిపాలిటీ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ , కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్,పార్టీ నాయకులు వీరన్న నాయక్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పడిదల రవి, నరేందర్ నాయుడు, రాచకొండ శ్రీనివాస్, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యానగర్ గణేష్ చౌరస్తాలో హై మాస్ట్ లైట్ల ప్రారంభం



భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట మున్సిపాలిటీలోని 33 వ వార్డు విద్యానగర్ గణేష్ చౌరస్తాలో హై మాస్ట్ లైట్లను సోమవారం రాత్రి ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పన భద్రత కల్పించడం భాగంగానే స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు కోరిక మేరకు గణేష్ చౌరస్తాలో హైమాస్ట్ లైట్స్ లను ప్రారంభించామని అన్నారు. స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జయంతి రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు మున్సిపాలిటీ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ , కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్,పార్టీ నాయకులు వీరన్న నాయక్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పడిదల రవి, నరేందర్ నాయుడు, రాచకొండ శ్రీనివాస్, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

## పబ్లిక్ క్లబ్ వద్ద మొక్కలు నాటిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వెంకన్న



భానుపురి/ సూర్యాపేట టౌన్

మాజి మంత్రి, స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ వద్ద 48 వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పని చేశారని, ఎస్ ఆర్ ఎస్ పి కాలువలు తవ్వించి గోదావరి జలాలు సూర్యాపేట కు తీసుకుని వచ్చారని, పేదలకు ఇళ్ల నిర్మాణం చేశారని అన్నారు. అనంతరం 41 వ వార్డులో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షఫి వుల్లా ఆద్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో 48 వ వార్డు నాయకులు ఈర్ల వాసు గుండగాని మహేష్, ప్రేమ్ సాగర్, సలీం, రమణ, రంజిత్, యాదగిరి, 41 వ వార్డు నాయకులు నర్మద, సాయి, ఉపేందర్, కార్తిక్, దత్తు, భార్గవ్, జవాన్లు కొండేటి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం. ప్రజాసేవలో ముందుకు సాగుతాం



భానుపురి /సూర్యాపేట టౌన్

దివంగత నాయకులు, మాజీ మంత్రివర్యులు శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.ఎస్. సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దామోదర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి గారి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో పయనిస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం



భానుపురి /సూర్యాపేట టౌన్

దివంగత నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఫ్లైఓవర్ వద్ద కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు ల ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది హాజరై ప్రజలకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దామోదర్ రెడ్డి ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన ప్రజానాయకుడని, పేదలు--బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. దామన్న జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయన చూపిన మానవతా మార్గాన్ని, ప్రజాసేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

# వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసుకున్న గణేశ మండపాన్ని జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, మరియు జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, సురక్షిత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ సిబ్బంది అందరూ పరస్పరం సహకరించుకుంటూ ఐకమత్యంతో, సమన్వయంతో విధులు నిర్వహించాలని, ప్రజలకు విలువైన పోలీస్ సేవలను అందించడంలో ఎల్లప్పుడూ ముందుండాలని ఎస్పీ గారు సూచించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని, ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ మద్దూం అలీ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, నారాయణరాజు, జానయ్య, ఆర్ఎస్సైలు అశోక్, సాయిరాం తదితర పోలీస్ అధికారులు, పోలీస్ ఉత్సవకమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత కల్పించడం పోలీసు విధి

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ నరసింహా అన్నారు, ఈ దిశగా పోలీసు అధికారులకు పలు కీలక ఆదేశాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు రవీందర్ రెడ్డి తో కలిసి ఎస్పి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, గ్రామ పోలీస్ అధికారులు, పెట్రోల్ కార్ సిబ్బంది, బ్లూ కోట్స్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన విధులు, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం, ఉత్సవ కమిటీలతో నిరంతర సంబంధాలు తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహా మాట్లాడుతూ... ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల ప్రధాన విధి, బాధ్యత అని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా పోలీస్ అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గణేష్ మండపాన్ని పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా సందర్శించి తనిఖీ చేయాలని, మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ వైరింగ్, రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు, అగ్నిప్రమాదాలు ఇతర రక్షణపరమైన అంశాలను పరిశీలించాలని ఆదేశించారు. మండపాల వద్ద పగలు, రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలు గస్తీ నిర్వహిస్తూ నిరంతరం భద్రతను పర్యవేక్షించాలని పెట్రోల్ కార్, బ్లూ కోట్స్ సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీస్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ, వారికి అవసరమైన భద్రతా సూచనలు అందించాలని, ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద పరిణామాలు కనిపించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, అగ్నిమాపక భద్రత, పారిశుధ్యం, తాగునీరు తదితర ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు, భక్తులు ఉత్సవ కమిటీలు పోలీస్ శాఖకు సహకరిస్తూ భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్పీ కోరారు. ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నరసింహా ఆదేశించారు. ఎస్పి వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సెప్షల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## దామన్న జయంతి సందర్భంగా అల్పాహార వితరణ



భానుపురి /సూర్యాపేట టౌన్

దివంగత నాయకులు, మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని దూరజ్ పల్లి వివేకానంద వృద్ధాశ్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్ఆధ్వర్యంలో సాయంత్రం వృద్ధులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది హాజరై, దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవనే జీవిత ధ్యేయంగా చేసుకున్న దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన జయంతిని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు.

## దామన్న ఆశయాలకు ఘన నివాళి.. 44వ వార్డులో అల్పాహార వితరణ



భానుపురి /సూర్యాపేట టౌన్

దివంగత నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని 44వ వార్డులో కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది హాజరై దామోదర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి రవి ఆధ్వర్యంలో అల్పాహార వితరణ



భానుపురి /సూర్యాపేట టౌన్

దివంగత నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని 42వ వార్డులోని నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రంలో మాజీ డీసీసీ కార్యదర్శి రుద్రంగి రవి ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు నరేందర్ నాయుడుగుణగంటి సైదులు గౌడ్ హాజరై దామోదర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## దామన్న జయంతి సందర్భంగా బధిరుల పాఠశాలలో అల్పాహార వితరణ

భానుపురి /సూర్యాపేట టౌన్



దివంగత నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా సూర్యాపేట మండలంలోని కాసరాబాద అపూర్వ బధిరుల పాఠశాలలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీంఆధ్వర్యంలో సాయంత్రం అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా సూర్యాపేట మండలపార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి హాజరై, దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవనే జీవిత ధ్యేయంగా చేసుకున్న దామోదర్ రెడ్డి గారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన జయంతిని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు.

## కుర్చీలు వద్దు.. క్రిందనే కూర్చుందాం..

భానుపురి /సూర్యాపేట టౌన్



కుర్చీలు అవసరం లేదు.. క్రిందనే కూర్చుందాం అంటూ తన సాదాసీదా తీరును చాటుకున్నారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి బీబీగూడెం రోడ్డులోని 19వ వార్డులో నిర్వహించిన మజీద్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కుర్చీలు ఏర్పాటు చేసినప్పటికీ కుర్చీలు వద్దు.. క్రిందనే కూర్చుందాం అంటూ అభిమానులతో కలిసి నేలపై కూర్చున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, దివంగత ప్రజానేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో తనకున్న అనుబంధాన్ని వారితో గడిపిన మధురానుభవాలను అభిమానులతో పంచుకున్నారు. ప్రజలతో కలిసిమెలిసి ఉండే దామోదర్ రెడ్డి గారు జీవితం తనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని వేణరెడ్డి పేర్కొన్నారు. దామోదర్ రెడ్డి గారు ప్రజలతో ఎంతో ఆప్యాయంగా, సాధారణ వ్యక్తిలా కలిసిపోయేవారని, వారి జీవితం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని వేణరెడ్డి అభిమానులతో పంచుకున్నరు. పదవులు, హోదాలు ఉన్నప్పటికీ ప్రజలకు దగ్గరగా ఉండాలనే సందేశాన్ని ఆయన తన ప్రవర్తన ద్వారా చాటుకున్నారని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు పేర్కొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి ప్రతి ఒక్కరు పూజించాలని ఎం ఎం ఫౌండేషన్ చైర్మన్ ముప్పారపు నాగేశ్వరరావు, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్, శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. జిల్లా కేంద్రంలోని అలంకార్ థియేటర్ వద్ద సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎం ఎం ఫౌండేషన్ సహకారంతో గ్రీన్ క్లబ్ ట్రస్ట్, శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో 500 మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిఓపి విగ్రహాలను పూజించడం వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడి నీటి కాలుష్యం జరిగి మానవాళికి హాని జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలను కాపాడేలా పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా మట్టి వినాయక విగ్రహాలను పూజించేలా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ సెక్రటరీ తోట కిరణ్, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, శ్రీ వాసవి సేవా సమితి గౌరవ సలహాదారులు గోపారపు రాజు ,జిల్లా సెక్రటరీ దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, చల్లా సత్యనారాయణ, వీరవెల్లి ఉమా, యాదా కిరణ్, పిట్టల వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి శ్రీదేవి రమేష్ ఆధ్వర్యంలో బంక మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

భానుపురి /సూర్యాపేట టౌన్




పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలనే ప్రతి ఒక్కరు పూజించాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదే శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం ఆర్యవైశ్య పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి రమేష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచితంగా 200 మట్టి గణపతి విగ్ర హాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వలన పర్యావరణానికి హాని జరిగి నీటి కాలుష్యం ఏర్పడు తుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా మట్టి గణపతి విగ్రహాలను పూజిస్తే భవిష్యత్ తరాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ,సోమ వెంకన్న, రాచకొండ శ్రీనివాస్, కంది బండ ఉమామహేశ్వరావు ,కక్కిరేణి ప్రసాద్, తల్లాడ ప్రవీణ్, అడ్డగూడూరు శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, అనిత, నరేంద్రుని శ్రీధర్, సెక్రటరీ లకుమారపు పద్మజ, బెలిదే లక్ష్మి, చల్లా హేమలత, ఓరుగంటి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.